# పాపం! పాపారావ్

బెహారా వెంకటసుబ్బారావు



పొడుం డబ్బాతీసి టేబిలుమీద వుంచాడు ఎటూ క్లార్క్ మిస్టర్ ఎ. ఎస్. శాస్త్రి. పొడుం ఎట్టు ఎట్టబోతూంటే ఆఫీసు సూపర్నెంటుగారి మాటలు షాక్ కొట్టాయి. నరాల పట్టు సడలింది. పొడుం డబ్బా క్రిందపడి దొర్లుకొంటూపోయి ఎదిన్నర గజాల దూరంలోవున్న టైపిస్టు హంస పాదాలను తాకి ఆగింది. ఆఫీసు కొస్తూ దారిలో అయిదు గ్రాముల శ్రీ అంబాళ్ ఆపసర్ నశ్యాన్ని లోడ్ చేయించాడు. అంతా నేలపాలైంది.

ఎ. ఎస్. శాస్త్రి పూర్తి పేరు అయ్యగారి చిదంబర శాస్త్రి. కాని అంతా ఎ. ఎస్. శాస్త్రి అని పిలుస్తారు. శాస్త్రి ప్యాక్వేసు ఆటలో అఖండుడు! అజేయుడు!! అప్రతిహతుడు!!! జూదమార్తాండ జూద గంభీర జూద కంఠీరవాది బిరుదాంకితుడు! ఒక ఏస్ని ఎడం చేత్తో విసిరేసి మరుచటి ఆటలో నలుగురి దగ్గరా ఏస్లను లాక్కోగల సామర్థ్యం వుంది. జాక్‌పాట్ ఆటలో సహా ఒక రౌండంతా ఏస్లు యిచ్చినా ఏమాత్రమూ చలించని శాస్త్రి సూపర్నెంటుగారి మాటలు విని డీలా పడిపోయాడు. అందుకు

ప్రభలమైన కారణం వుంది. పండుగ నాలుగు రోజులూ పసందుగా ఫ్రండ్సుతో నిర్విరామంగా పేకాడుకోడానికి ప్లేన్ తయారైంది. శలవులు రెండు రోజులూకాక మరో ఆరు పూటలు శలవు అత్యవసరమని శలవు అప్లికేషన్‌లో అభ్యర్థించాడు (కారణం వేరేగా రాసాడనుకోండి!) ఇప్పుడు శలవు కుదరడంలే ఎలా?

ఎలక్షన్‌కి నామినేషన్ దాఖలు చేసుకొన్నాక పార్టీ అధిష్టాన వర్గం యిచ్చిన పార్టీ టికెట్‌ని విత్‌డ్రా చేసుకొంటే ఆ అభ్యర్థి పరిస్థితి ఎలా వుంటుంది? నామినేషన్ ఉపసంహరించుకోనని అతను ఎదురు తిరిగినా తిరగొచ్చు! ఎంత క్లిష్ట పరిస్థితినైనా ఎదిరించి శలవు సంపాదించుకోవాలని నిశ్చయించు కొన్నాడు శాస్త్రి అప్లికేషన్‌లో అతను చూపిన అవసరం అలాంటిది! తిరుగలేనిది చివాల్నలేచాడు

పైలులో కాగితానికి అల్పితో ప్లాగ్ అమర్చబోతూంటే సూపర్నెంటుగారన్న మాటలు పిడుగు చేసిన శబ్దంలా ఎల్పి డబ్లియూ స్వామి చెవుల్లో ధ్వనించాయ్ ఆ కంగారులో అల్పి ఎడంచేతి బొటనవ్రేలికి గుచ్చుకొంది రక్తం ఫౌంటెన్‌లా చిమ్ము కొచ్చింది అయినా పట్టించుకోలేదు స్వామి అతనికి అర్జంటుగా ఐయిదు రోజులు శలవు కావాలి. ఎల్.బి.డబ్లియూ. స్వామి పూర్తి పేరు అలం బుల్లి స్వామి. స్వామికి క్రికెట్ పిచ్చి మహా ఎక్కువ. రేడియోలో క్రికెట్ కామెంటరి వింటూ గెడ్డం గీసుకొంటూ చెవి కోసుకొన్నాడు. ఆనాటి నుంచి అతణ్ని అంతా ఎల్. బి. డబ్లియూ. స్వామి అనే పిలుస్తారు. భారత్– వెస్టిండీస్ మధ్య టెస్ట్ మాచ్ సరిగ్గా పండుగ రోజుల్లో పడింది. భోగినాడు ప్రారంభం అవుతుంది మద్రాసులో. తన పెద్ద బావగారికి రెణ్నెల్లక్రితమే మద్రాసు బదిలీ అయింది. కూడుకి గూడుకి యిబ్బంది లేదు. అలాంటి అవకాశం దొరకడం కష్టం సెంచరి కొట్టాలని కలలు కంటూ పెవిలియన్నుంచి బయలుదేరి మొట్టమొదటి బంతికే అవుటయి పోయిన ఆటగానిలా మొహం పెట్టాడు ఎల్ బి డబ్లియూ స్వామి అయినా అతనిలో ఆశ చావలేదు శలవు దరఖాస్తు చాలా పకడ్బందిగా వుంది శలవు మంజూరు కావడం ఖాయం అనుకొన్నా అవస్థపడక తప్పలేదు గబగబా సూపర్నెంటుగారి దగ్గర కెళ్ళాడు

గాడ్రెజ్ అల్మైరాపై అర నుంచి ఫైలు తీస్తున్నాడు పాపారావ్ ఆ సమయంలో సూపర్నెంటు గారి మాటలు వినపడ్డాయి చేతులు పట్టు వదిలేయడంతో ఫైల్స్ జారి క్రిందబడ్డాయి ఆ అల్మైరాలో ఏ మూలనో వుంది యూళ్లకర్ర కిందకురికి పాపారావ్ మీదున్న పగను తీర్చుకుంది అతని కాలి బొటన వ్రేలుని అల్లం ముక్కని చితక్కొట్టినట్టు కొట్టింది మరో సమయంలో అయితే హాహాకారాలు చేస్తూ పెంటుల్లు బడ్డలా వంగిపోయి బొటన వ్రేలుని నోట్లో పెట్టుకుని చప్పరించేవాడే! ఆ సమయంలో ఆ దెబ్బని ఏ మాత్రవూ లక్ష్యపెట్టలేదు పాపారావ్! హాఫ్ స్టెప్ అండ్ జంప్ చేస తూరిగలా మరుక్షణంలో సూపర్నెంటుగారి ముందు వాలాడు

ఆ ఆపీసులో అతి పిన్న వయస్కుడు పాపారావ్ పాతిక సంవత్సరాలు నిండలేదు మూడు నెలల క్రితమే వివాహం అయింది వచ్చే సంక్రాంతే తొలి పండుగ అతని అర్ధాంగిని పది రోజుల క్రితమే బావమరిది వచ్చి తీసుకెళ్లాడు పుట్టింటికి పండక్కి అత్తారింటికి వెళ్లాలని ఉవ్విళ్ళూరుతున్నాడు శలవు దినాలూ ఆర్ హెచ్‌లూ ఆదివారం మరియూ సి ఎల్స్ కలిపి పది రోజులకి దరఖాస్తు పెట్టుకొన్నాడు పండుగకి రెండు రోజులే టైముంది శలవు యివ్వనంటే ఎలా?

ఎన్నికల్లో నిలబడ్డానికి కుతూహలపడుతూ పార్టీ టికెట్‌ని ప్రసాదించమని ప్రాధేయపడుతూ ప్రార్థిస్తూ పార్టీ అధ్యక్షుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న అభ్యర్థుల్లా శలవు కోసం దరఖాస్తు పెట్టుకున్న ఆ నలుగురభ్యర్థులూ సూపర్నెంటు గారిని చుట్టుముట్టారు సూపర్నెంటుగారు ఆ నలుగుర్ని పరీక్షగా చూసారు ఆ చూపుల్లో సానుభూతి ఉంది జాలి కన్పిస్తోంది నిస్సహాయత వ్యక్తమవుతోంది

మొన్ననే పెళ్ళయిందన్సార్! పండక్కి అత్తవారింటికి వెళ్లాలి! మొట్టమొదటి పండుగ!

మొట్టమొదటిగా సిగ్గువిడిచి వాపోయాడు పాపారావ్. అతనికి కన్నీటి పర్యంతం అయింది.

"మా మామ్మకి ఏకైక మనవడ్ని సార్! చాలా సీరియస్‌గా వుందని టెలిగ్రాం వచ్చింది. నన్ను చూసాకగాని ఆమె ప్రాణం పోదు సార్! ఒక వేళ పోతే ఆమె ప్రేతాత్మ మన చుట్టూ - అయ్ మీన్ నా కోసం మన ఆఫీసు చుట్టూ తిరుగుతుంది సార్! ఒక ప్రేతాత్మ మన ఆఫీసు చుట్టూ అలా తిరుగుతూండడం మన కార్యాలయానికే మంచిది కాదన్సార్! నేను అర్జంటుగా వెళ్లాలి సార్! ఎల్లుండి గోదావరికి బెర్తు కూడా రిజర్వు చేయించుకొన్నా సార్!

బావురుమన్నాడు ఎల్ బి డబ్లియూ స్వామి తొంభై ఎనిమిది పరుగులు చేసి రనవుట్ అయిన రవి శాస్త్రిలా మొహం పెట్టాడు


పండక్కోసం శలవు పెట్టలేదన్సార్! బెంగుళూర్ నుంచి పెదనాన్నగారూ అహమ్మదాబాద్ నుంచి అన్నయ్యా మా వూరు వస్తున్నారు సార్! లక్షలు విలువచేసె ఆస్తి పంచుకోవాలి! వెళ్లకపోతే నాకన్యాయం జరిగొచ్చు సార్ అర్జంటుగా వెళ్లాలి!

లైఫ్ కార్డు వేయమని మిద చేతి వాణ్ని బ్రతిమాలినట్టు ప్రాదేయపడ్డాడు జూద కేసరి ఎ న శాస్త్రి

అందరూ బోరుమంటూంటే యింకా మౌనంగా వుండడం సభ్యత కాదని పెదవి విప్పారు సూపర్నెంటుగారు

మన ఆపిసులో గుమాస్తాలెంతమంది? నలుగురు వైపూ చూస్తూ అడిగారు

నీ ఎండాకూడదంతమంది! నువ్వేం



# "పాపం! పాపారావ్"

సూపర్నెంటువి? నీ ఆఫీసు స్ట్రెంగ్త్ తెలీదూ'"
జాక్‌పాట్ ఆట సగం వరకూ ఆడి. జోకరెవ్రా? అని అడిగాడట ఆట పంచినవాడు' అలా వుంది వీడి ప్రశ్న' - స్వగతంలో తిట్టుకొన్నాడు జూద మార్తాండుడు ఎ. ఎ. శాస్త్రి

"ఇదేం ప్రశ్న? చవట ప్రశ్న!"

పాకిస్తాన్‌లో ఆడుతున్నప్పుడు ఔట్ కాకపోయినా" ఎల్ బి. డబ్ల్యూ డిక్లేరు చేసిన అంపైర్‌పై అమితమైన ఆగ్రహం వచ్చింది కపిల్‌దేవ్‌కి అంతకు రెట్టింపు కోపం వచ్చింది ఎల్ బి. డబ్ల్యూ స్వామికి అయినా నిగ్రహించుకొని మౌనం వహించాడు కపిల్‌దేవ్‌లా.

పాపారావ్‌కి కూడా నిజానికి పట్టలేనంత కోపమూ చెప్పరానంత చికాకూ వచ్చినా అణుచుకొన్నాడు వినయవిధేయతలు వలకపోస్తూ సమాధానం యిచ్చాడు.

'ఇద్దరు యూడీలూ, నలుగురు ఎల్డీలూ స్టెనో, మొత్తం ఆరునొక్కమంది సార్!"

'పండుగ వెళ్ళిన మరునాడే మన ఆఫీసు ఇన్‌స్పెక్షన్ ఉంది. ఇప్పుడే డైరెక్టరేట్ నుంచి ట్రంకాల్ వచ్చింది. ఇద్దరికి మాత్రమే శలవు మంజూరు చేయమన్నారు ఆఫీసరుగారు ఎవరికి 'అవసరమో మీలో మీరే తేల్చుకోండి!'

హాలంతా నిశ్శబ్దంగా వుంది

'పాపారావ్‌గారూ!" హంస ధ్వని విన్పించింది చివాల్న వెనక్కి తిరిగాడు పాపారావ్ టైప్‌మిషన్ ముందు కూర్చున్న టైపిస్టు హంస లాలనగా దగ్గరకు రమ్మనట్లు సైగ చేసింది

"ఏ పుట్టలో ఏ పాముందో! అలాగే ఏపొట్టలో ఎలాంటి ప్లానుందో! ఆమె ఏదో ఉపాయం చెప్పేలా కన్పించింది పాపారావుకి గబగబా నాలుగడుగులు వేసి ఆమెను సమీపించాడు దగ్గరగా నిలబడ్డాడు

కూర్చోండి' అంది హంస అతి చనువుగా పక్కనే వున్న కుర్చీ చూపిస్తూ మనసు కుదురులేని పాపారావ్ కూర్చోలేక పోయాడు ఆమెను ఆశగా చూచాడు.

"మీ పెళ్ళయి ఎంతకాలమైంది?" అడిగింది

"ఇప్పుడీ క్షణానికి తొంభై ఎనిమిది రోజుల ఎనిమిది గంటల పదిహేను నిమిషాలైంది!" విసుక్కోకుండా చెప్పాడు అతని సమాధానానికి నవ్వులు రువ్వుతూ ప్రశ్నించింది హంస

"అవునూ! పార్టీ యిచ్చారా?"

శలవు దొరక్క విల విల్లాడుతున్న పాపారావుకి అవన్నీ చవట ప్రశ్నల్లా తోచాయి అయినా సహనాన్ని కోల్పోలేదు .

"అదేమిటండి అలా అడుగుతున్నారు? పార్టీకి ఎనభై ఆరురూపాయల అరవై పైసలయింది! చాలా బావుందని ఆఫీసరుగారు మెచ్చుకొన్నారు కూడా!"

విస్తుపోతూ బావురుమన్నాడు

"కొత్త పెళ్ళి కొడుకైన మిమ్మల్ని కాదని మిగతా వారికి శలవులెలా యిస్తారను కొన్నారండీ" మొట్టమొదట మీకే శలవు గ్రాంట్ చేయమన్నారు మన బాస్' అప్పుడు నేనక్కడే వున్నా' డోన్ట్ వర్రీ' బీ హేపీ" రహస్యం బయటపెట్టింది హంస.

పాపారావ్ మనసు తేలికపడటంతో అతని బరువు అమాంతంగా ఆరు కేజీలు తగ్గిపోయింది తత్ఫలితంగా విహంగంలా వినువీధిలోకి ఎగిరిపోయాడు

* * * * *

చేతిలోని ఎయిర్ బేగ్‌ని క్రింద పెట్టి వీధి తలుపుకి తాళంవేసి మరోసారి లాగి చూసాడు పాపారావ్.

"అత్తవారింటికి అమలాపురం వెళుతున్నావా బాబూ?" పీల గొంతుకతో ప్రశ్నించింది పక్క వాటాలో వుంటున్న శకుంతల తీతువు పిట్ట అరుపులా విన్పించింది పాపారావ్‌కి అపశకునంలా తోచింది

అత్తవారింటికి అమలాపురమో మండపేట ముండింటికో నీకెందుకే తీతువు పిట్టా' స్వగతంలో విసుక్కొంటూ తిట్టుకొంటూ,

అవునండి!' సౌమ్యంగా జవాబిస్తూ ఎయిర్ బేగ్‌ని భుజానికి తగిలించుకున్నాడు

"వచ్చేటప్పుడు శిరీషని తీసుకురా! ఏమీ తోచక చస్తున్నా!' అంది

'ఏమీ తోచక కాదు' ఎక్కడా అప్పు పుట్టక చస్తోంది శకుని ముండ' - స్వగతంలో పాపారావ్.

అలాగేనండి!" జవాబు

'అమ్మా అన్నం పొంగుతోంది' రాత్రిలోపే పేస్టయిపోతే నాన్న తిడతాడు' లోపల నుంచి కేకలేసింది శకుంతల కూతురు

"ఇప్పుడే పెట్టేను' మరేం తొందరలేదు' గుమ్మంలోంచి కదల్లేదా కాకర పక్షి

పేస్టంటే గుర్తొచ్చింది పాపారావుకి టూత్ పేస్టు బ్రష్షూ బేగ్‌లో పెట్టుకోవడం మర్చిపోయాడు తలుపు తాళం తీస్తుంటే అడిగింది శకుంతల

"ఏం బాబూ? ఏమైనా మర్చిపోయావా?'

'నీకెందుకూ? ఇంట్లోకి తగలడు!' విసుక్కొంటూ జవాబు చెప్పకుండా లోనికి పోయాడు పాపారావ్

దుశ్శకున దోష నివారణార్థం కాళ్ళూ చేతులూ కడుగుకొన్నాడు చెక్క పాత్ర నమిలి మింగి మంచినీరు తాగాడు ఒక్క నిమిషం కుర్చీలో కూర్చున్నాడు పేస్టూ బ్రష్షూ బేగ్‌లో పెట్టుకొని లేచాడు ఆ అక్కుపక్షి శకుంతల యింకా వీధి గుమ్మంలో నిలబడి వుంది తలుపుకి తాళం వేసి ఆమె వైపు చూడకుండా చక చకా నడిచాడు.


* * * * *

అత్తవారింటి గుమ్మం ఎక్కాడు వీధి తలుపుకి తాటికాయంత తాళం కప్ప వేసి వుంది నీరు కారిపోయారు భుజానికి వున్న ఎయిర్ బేగ్‌ని విసురుగా కింద పడేసాడు ఆ శబ్దం విని కాబోలు! పక్క వాటాలో నున్న పంకజనయన బయటకొచ్చింది రెండు నెలల క్రితం అతను అత్తవారింటికి వెళ్ళినప్పుడు ఆ వాటా ఖాళీగా వుండేది ఆవిడెవరో తెలీదు ఆమెను విచారించాలనుకొన్నాడు విచార వదనుడైన పాపారావ్ ఆమె అడక్కుండానే చెప్పింది

రాజమండ్రిలో వున్న ఆయన తల్లి చని పోయిందట' నిన్న సాయంత్రం టెలిగ్రాం వచ్చింది వెంటనే అందరూ రాజమండ్రి వెళ్ళారు'

చావు కబురు చల్లగా చెప్ప యింట్లోకి జారుకుందా జలజాక్షి

మామగారి తల్లి రాజమండ్రిలో చిన్న కొడుకు దగ్గర వుంటోంది' ఆమె చనిపోయిందన్న మాట! అనుకొన్నాడు అశాంతి అలుముకొంది నిస్త్రాణం ఆవరించడంతో నిలువునా కూలిపోయాడు ఇప్పుడేం చేయాలి? ఆలోచనలో పడ్డాడు తన వూరు వెనక్కి వెళ్ళిపోవడమా? రాజమండ్రి వెళ్ళి పరామర్శించడమా? తొలి పండుగ అలా అయినందుకు మనసు ఖేదపడింది. బేగ్‌ని భుజానికి తగిలించుకుని వీధి గుమ్మం దిగాడు వీధి చివరకి వెళ్ళి నిలబడ్డాడు. ఎటు వెళ్ళాలో



# "పాపం! పాపారావ్"

నిర్ణయించుకోలేదు.

"పండుగ రోజులు! దరమ పెబువులు! రూపాయి దరమం సెయ్యండి బాబూ!" ముష్టివాని కేక విన్పించింది. కోపంగా చికాగ్గా పక్కకి తిరిగి చూసాడు. ముగ్గురు బిచ్చగాళ్ళు పాఠశాల ప్రహరి గోడకి అనుకొని వరుసగా కూర్చున్నారు. ముందు గుడ్డలు పరచి వున్నాయి. ఆ గుడ్డల మీద చిల్లర నాణెలు పడివున్నాయి.

"రూపాయి ధర్మం కావాలా రాస్కెల్!" ప్రకాశంగానే అనేసాడు కోపంగా.

"అల్లుడుగారా! ఎప్పుడొచ్చారు బాబూ? పండక్కేనా?"

ఆ బిచ్చగాళ్ళలో బాగా వయసు మళ్ళినవాడు ఆప్యాయంగా పలకరించాడు. మర్యాద కోసం చేతిలోని బీడిని దూరంగా విసిరేసాడు. అతని పలకరింపు పాపారావ్ శరీరానికి మాలగుండాకు రాసినట్టైంది.

"ఇడియెట్! నేను నీకు అల్లుణ్ణా? జాగ్రత్తగా మాట్లాడు!" గర్జించాడు. బిచ్చగాడు భయపడలేదు నెమ్మదిగా సౌమ్యంగా అన్నాడు.

"బాబూ! పదిహేను సంవత్సరాలుగా యిక్కడే కూకొని అడుక్కొంటున్నా! ఈ ఈదే కాదు! ఈ ఈదిలో మడుసులంతా మా వారే! ఆరి కట్ట సుకాల్ని పంచుకొంటాం! ఆరికెలాంటి ఆపదా రాకుండా సూసుకొంటాం! అని ఆగాడు. తర్వాత రెండో వాడు చెప్పడం మొదలుపెట్టాడు

"నిన్నగాక మొన్న ఓ బాబు మీలాగే సూటూ బూటూ ఏసుకొని స్కూటర్ మీద మిట్ట మద్దేన్నం వొంటి గంటప్పుడు, అదిగో! ఆ కనిపించే లాయరు గారింటి ముందాగాడు. ఇంట్లో దూరి పావు గంట పోయాక చేతిలో సంచితో తిరిగొచ్చాడు. ఆడి నడకా సూపులూ సూసాక మా కనుమానం ఏసింది అమాంతంగా మేం ముగ్గురవూ ఎళ్ళి పట్టుకొన్నాం. ఆ సంచి బంగారం వస్తువులూ, టేపు రికార్డులూ అవీ యివీ అంతా పాతిక వేలు ఖరీదు సేసే సరుకుంది."

సగర్వంగా ముగించాడు.

"ఈ ఈదిలోకి ఏ కొత్త మడిసొచ్చినా మాకు తెల్సిపోద్ది బాబూ! ఆణ్ణో కంట కనిపెడుతూ వుంటాం!" అన్నాడు మూడో వాడు.

"అయితే ఏమంటారు? నేను మీకు తెల్సా?" కసురుకొంటూ అసహనంగా అడిగాడు పాపారావ్.

"తవఁరు తెలీపోడవేఁంటి బాబూ! బేంకు కేసిరు కేశవరావుగారల్లుడుగారు కదూ! శిరిషమ్మగోర్ని తమరికే కదా యిచ్చారు!" అన్నాడు ముసిలాడు ఆప్యాయంగా.

"అవును!" అన్నాడు కాస్త తగ్గుతూ. వాడికేమైనా తెలిస్తే చెబుతాడన్న ఆశతో అన్నాడు

"వారి తల్లిగారు పోతే అంతా రాజమండ్రి వెళ్ళారుటగా! ఆ విషయం తెలీక నేనిక్కడకి వచ్చా!"

కిసుక్కున నవ్వాడు ముసలి బిచ్చగాడు ఆశ్చర్యపోయాడు పాపారావ్.

"మామయ్యగారి యిల్లు కాళీ చేసి అగ్గురారంలో మరో మంచింట్లోకెళ్ళారు మూడు వారాలైంది ఆరెళ్ళిన మూడు రోజులకి పక్క వాటాలో అయిస్కూలు పంతులమ్మగోరు దిగారు పంతులమ్మగోరు దిగిన వారం రోజులకి మీ మావగోరుండే వాటాలో కాలేజీ లెచ్చరరుగారు దిగారు. ఆ లెచ్చరరుగారి తల్లి రాయిమండ్రిలో పోయారంట! అంతా రాయిమండ్రి ఎల్లారు ఆ లెచ్చరరుగారి తాలూకా అనుకొని ఆ పంతులమ్మ మీకలా సెప్పేరు

మిష్టరి విడగొట్టాడు బిచ్చగాడు. చాలా విలువైన సమాచారం అది! ఆ సమయంలో ఆ బిచ్చగాడు ఆప్తబంధువునిలా తోచాడు పాపారావు హృదయం తేలికపడింది వాళ్ళని అనాలోచితంగా అకారణంగా తిట్టినందుకు విచారించాడు. మామగారి కొత్త యింటి అడ్రసు తెలియాలి


"ఎక్కడికి మారారన్నావ్? అగ్రహారమా? ఎవరింట్లో తెల్సా?" ఆతృతగా అడిగాడు.

తన వంతు రాగానే బిగుసుకుపోయాడా బిచ్చగాడు

"ఆ యివరాలన్నీ సెబుతాగానీ బాబూ!తవఁరు కొత్తల్లుగోరు! తవఁరి పేరుసెప్పుకొని పండుగ







పూటా పసందు సేసుకుంటాం! ఓ అయిదు రూపాయిలిప్పించండి!

మారు మాటాడకుండా నిర్లక్ష్యంగా అయిదు రూపాల నోటు గుడ్డ మిదకి విసిరాడు పాపారావ్

అగ్గురారం రెండో ఈది! మూడో లాంతరు స్థంబాని కెదురుగా వున్న సందులో నాలుగో యిల్లు! అయిదు సోల్ల అచ్యుతంగారిల్లు! అడ్రసు చెప్పాడు

వాడు చెప్పిన అంకెలు సరిగా విన్పించుకోలేదు పాపారావు ఎందుకైనా మంచిదని రిపీట్ చేసాడు

ఎవిటి? అగ్రహారం మూడో వీధిలో రెండో లైటు స్తంబాని కెదురుగా వున్న సందులో అయిదో యిల్లా?

ఎటి బాబూ! నన్ను తికమక పెట్టేసారు! మొదట సెప్పినప్పుడు సరిగా యినిపించుకోకపోతే ఎలా? ఏరా! మల్లిగా ఎటి సెప్పాను? అంటూ

పక్కనే వున్న సహ బిచ్చగాణ్ణడిగాడు ముసలి బిచ్చగాడు

నాకో అయిదు రూపాయలడిమను! తకిమని సెప్పేస్తా! ఆలీసం అయితే నేను గూడా మర్చిపోతా! అసలె నా పేరు మతిమరుపు మల్లిగాడు!

తాడెక్కి కూర్చున్నాడు మల్లిగాడు

మల్లిగాడి మిద బలె కోపం వచ్చింది పాపారావుకి ఆలస్యం అయితే వాడు కూడా మర్చిపోతాడేమోనన్న బయంకూడా వేసింది చేసేది లేక మరో అయిదు రూపాయల నోటు తీసి వాడి మిదికి విసిరాడు నోటుని కళ్ళ కద్దుకుని చెప్పాడు మల్లిగాడు

జాగర్తగా ఖునండి! అగ్గురారం రెండో ఈది! మూడో లాంతరు స్థంబాని కెదురుగా వున్న సందులో నాలుగో యిల్లు! అయిదు సోల్ల అచ్యుతం బాబు గారిల్లు! రెండు మూడు నాలుగూ అయిదూ వరుసంకెలు గేపకం వుంచుకోండి బాబూ! సుళువు చెప్పాడు

* * * * *


అత్తవారింటి ముందు పాపారావు రిక్షా ఆగింది ఎదురుగా అయిదు సంవత్సరాల ఆఖరి మరదలు చిట్టి కనిపించింది రిక్షా దగ్గరకొచ్చింది రివిగా రిక్షా దిగి మూడు రూపాయలు రిక్షా వాని కందించబోయాడు పాపారావు. వాడు తీసుకోలేదు అసమ్మతిగా చూసాడు

మూడే కదా అడిగావ్! విసుక్కోతూ విసుకొన్నాడు

తవరు అగ్గురారం ఎళ్లాలన్నారు ఇది కొత్తగ్గురారం! మరో రెండు రూపాయిలిప్పించండి! పండుగ రోజులు! దబాయించాడు కొత్తవాడు గదా అని వాడితో తగువు పెట్టుకోవటం ఇష్టం లేక మరో రెండు రూపాయలు రిక్షా సీటు మిదకి విసిరేసాడు కోపంగా

బావగారూ! అమ్మా అక్కా నాన్నగారూ తిరుపతికెళ్లారు! - పిడుగులాంటి వార్త చెప్పింది చిట్టి మరదలు పాపారావు హృదయం ముక్కచెక్కలై బరువెక్కింది నవనాడులూ కృంగిపోయాయ్ అతి కష్టం మిద కూడదీసుకున్నాడు మరదలు ముందు

# ఇ·వేమన·పద్యాలు




రతిలేక ముదియు నంగన
రతికలిగిన ముదియు నశ్వరత్నము మిగులన్
సతతము భ్రాంతిని జేసిన
రతి చేమరి ముదియు నరుడు రయమున వేమ

నడు ~ ండె ఆమెను అనుసరించాడు తనకు వచ్చిన తిట్లన్నీ అయిపోయేవరకూ పక్కింటి శకునపక్షి శకుంతలని తిట్టిపోసాడు గుమ్మంలో అడుగుపెట్టగానే సాదరంగా ఆహ్వానించాడు పెద్ద బావమరిది శంకరం ఏ కుశల ప్రశ్నలూ వేయకుండా ఎదురుగా నిలబడి చీకాగ్గా అడిగాడు పాపారావ్

ఎల్లుండే పండుగ కదా! ఇప్పుడర్జంటుగా తిరుపతెందుకు వెళ్లాల్సి వచ్చింది?

తిరుపతి అంటె పుణ్యక్షేత్రం తిరుపతి కాదు బావగారూ! తిరుపతి సినిమా మార్నింగ్ షోకి వెళ్లారు! మరో అరగంటలో వచ్చేస్తారు! రండి కూర్చోండి! నవ్వుతూ చెప్పాడు శంకరం

పాపారావు మనసు మరోసారి తేలికపడింది అయినా అల్లుడు కదా! బెట్టు వదల్లేదు కోపాన్ని వదల్లేదు

ఇల్లు మార్చినట్టు వుత్తరమైనా రాసారు కాదేం? నానా అవస్థలు పడ్డాను!

ఈ యింట్లోకి మారిన మర్నాడే నేనే స్వయంగా మి అంసు ఎడ్రస్సుకి లెటరు రాసా బావగారూ! ఇదిగో ఈ చిట్టే పోస్టులో వేసింది! ఏవే చిట్టీ! ఉత్తరం లెటరుబాక్సులో వేసావా? పక్కనే వున్న చెల్లెలు చిట్టిని ఉడిగాడు శంకరం

వెంటనే వేసానన్నయ్యా! అదిగో! ఆ లెటరు బాక్సులోనే వేసా! అంటూ చెయి చాపి ఎదురుగా లాయరుగారి గేటుకి వున్న చెక్క లెటరు బాక్సు చూపించింది ఆ లెటరు బాక్సుని చూసి ఆ యిద్దరూ ఆశ్చర్యపోయారు తర్వాత నవ్వుకున్నారు

చంపావ్‌పో! వాళ్లకి వచ్చే వుత్తరాల్ని

పోస్టుమెన్ ఆ లెటరు బాక్సులో వేస్తాడు! సారి బావగారూ! ఆ లాయరుగారు కుటుంబ సమేతంగా ఉత్తర దేశ యాత్రలకి వెళ్లారు రెండు మూడు రోజుల్లో తిరిగి వస్తారు!

జరిగిందానికి క్షమాపణలు చెప్పుకున్నాడు శంకరం తెల్లబోయింది చిట్టి! హాయిగా గాలి పీల్చుకొంటూ కుర్చిలో కూలబడ్డాడు పాపారావ్ □